RNI-TELTEL/2017/72695

3 ఫిబ్రవరి 2023

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :333

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## 21పర్యటనలు 22కోట్లు



హైదరాబాద్(శుభ తెలంగాణ): ప్రధాని మోడీ విదేశీ పర్యటనల ఖర్చుల వివరాలను కేంద్రం రాజ్యసభలో వెల్లడించింది. మోడీ 2019 నుంచి ఇప్పటివరకు 21 విదేశీ ప్రయాణాలు చేశారని.. వీటికి గానూ రూ.22.76 కోట్లు ఖర్చు అయిందని విదేశాంగ శాఖ సహాయ మంత్రి మురళీధరన్ రాజ్యసభలో చెప్పారు. 2019 నుంచి ఇప్పటివరకు రాష్ట్రపతి 8 విదేశీ ప్రయాణాలు చేశారని.. వాటికి గానూ రూ. 6.24 కోట్లు ఖర్చు అయ్యాయని వివరించారు. అదేవిధంగా విదేశాంగ మంత్రి జైశంకర్ 86 పర్యటనలు చేశారన్నారు. ఈ పర్యటనల ఖర్చు రూ. 20.87 కోట్లని మురళీధరన్ తెలిపారు. 2019 నుంచి ప్రధాని మోడీ మూడుసార్లు జపాన్, రెండుసార్లు అమెరికా, రెండు సార్లు యూఏఈ లలో పర్యటించారు. రాష్ట్రపతి చేసిన 8 పర్యటనల్లో ఏడు పర్యటనలను గత రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేయగా, ఒక పర్యటనను ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేశారు. ముర్ము గత సెప్టెంబర్‌లో యూకే వెళ్లారు.

# బూట్లు పంపుతున్నా!

- సమస్యలు తెలుసుకుందాం.. రండి
- నాతో ఒక్క రోజు పాదయాత్ర చేయండి
- సమస్యల్లేవని నిరూపిస్తే రాజకీయం వదిలేస్తా
- ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వైఎస్ షర్మిల సవాల్
- నేనెవరినీ వ్యక్తిగతంగా విమర్శించడం లేదు
- హామీలు నెరవేరనందునే ప్రశ్నిస్తున్నా: షర్మిల
- వరంగల్ జిల్లాలో పాదయాత్ర పునఃప్రారంభం
- వరంగల్ జిల్లాలో ప్రజాప్రస్థానం పునఃప్రారంభం



హైదరాబాద్(శుభ తెలంగాణ): రాష్ట్రంలో సమస్యలేమీ లేవని ప్రచారం చేసుకుంటున్న కేసీఆర్‌కు తన పాల నపై నమ్మకం ఉంటే.. ఒక్క రోజు పాదయా త్రకు తనతో కలిసి రావాలని వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల సవాల్ విసిరారు. పాదయాత్ర చేయడానికి వీలుగా బూట్ల జతను కేసీఆర్‌కు బహుమతిగా పంపుతున్న ట్లు తెలిపారు. ఒక వేళ సమస్యలేమీ లేవని కేసీఆర్ నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తానని పేర్కొన్నారు. పిట్టల దొర లాగా ప్రైవేట్ విమానాల్లో టోపీ పెట్టుకొని తిరగడం కాదు, ఓట్లేసి గెలిపించిన ప్రజల గురించి ఆలోచిం చాలని హితవు పలికారు. గురువారం ఉదయం ప్రజాప్రస్థానం పాదయాత్రకు బయలుదేరే ముందు హైదరాబాద్‌లో ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రజా ప్రస్థానం పాదయాత్ర ఎక్కడ ఆపారో అక్కడి నుంచే మళ్లీ మొదలు పెడుతున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు కేసీఆర్ పాలనా వైఫల్యాలు, స్థానిక ఎమ్మెల్యేల అవినీతిని ఎండగడు తామని స్పష్టంచేశారు. ప్రతి నియోజకవ ర్గంలో అక్కడి సమస్యలు మాట్లాడకపోతే ఈ యజ్ఞానికి, తెలంగాణ ప్రజలకు ద్రోహం చేసినట్టువుతుందన్నారు. తాను ఎవ్వరిని వ్యక్తిగతంగా విమర్శించడం లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోనందునే ప్రశ్నిస్తున్నానని పేర్కొన్నారు. తనపై ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాల్లోని సమస్యలు, అభివృద్ధిపై చర్చకు సిద్దంగా ఉండాలని సవాల్‌చేశారు. టీఆర్ ఎస్ ఎమ్మెల్యేలను నిలదీయడమే కాకుండా ఎనిమిదేళ్లుగా కేసీఆర్‌ను ఎందుకు ప్రశ్నించలేదని ప్రతిపక్షాలను ప్రశ్నిస్తామ న్నారు. కేసీఆర్ ఎనిమిదేళ్ల పాలనలో 8వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదిన వ్యక్తం చేశారు. ఉద్యోగాల కోసం ఉద్యమిం చిన వారే.. నేడు తెలంగాణలో ఉద్యోగాలు రాక చనిపోతున్నారని పేర్కొన్నారు. రాజశేఖరరెడ్డి హయాంలో ప్రజా దర్బార్ అద్భుతంగా జరిగేదని, కానీ.. నేడు ఉద్యమకారులను సైతం కేసీఆర్ కలవడం లేదని విమర్శించారు.

### వైఎస్సార్ పాలన మళ్లీ తీసుకొస్తాం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 2: రాష్ట్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి అందించిన సంక్షేమ పాలనను మళ్లీ తీసుకువస్తామని వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

వివరాలు 2లో..

## కేసీఆర్ నాకు తండ్రితో సమానం

దేవెగౌడ తర్వాత అంతటి వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్

మా మధ్య ఎలాంటి అభిప్రాయ బేధాలు లేవు

జేడీఎస్ అధినేత, కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామి



హైదరాబాద్(శుభ తెలంగాణ): భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుతో తనకు అభిప్రాయ బేధాలు వచ్చాయనటం దుష్ప్రచారం మాత్రమేనని కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, జేడీ (ఎస్) అధినేత కుమారస్వామి కొట్టిపారేశారు. రాయచూర్‌లో మంగళవారం నిర్వహించిన పంచరత్న యాత్రలో కుమారస్వామి పాల్గొన్నారు. ఆయన వెంట నారాయణపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమకు అధికారం లభిస్తే కేసీఆర్ స్ఫూర్తితో కర్ణాటకను అభివృద్ధి చేస్తామని తెలిపారు. తనకూ, కేసీఆర్‌కు మధ్య విభేదాలు తలెత్తాయనటం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. ఆయనతో కలలో కూడా విభేదాలు తలెత్తవని తేల్చి చెప్పారు.

వివరాలు 2లో..

## నేటి నుంచి అసెంబ్లీ



ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాలు

ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగం

సీఎం కేసీఆర్‌తో తీవ్ర విభేదాల నేపథ్యంలో

తమిళిసై ప్రసంగానికి అధిక ప్రాధాన్యం

ప్రభుత్వం తయారుచేసే ప్రసంగ పాఠంలో

కేంద్రంపై విమర్శలుంటే చదువుతారా?


14వ తేదీ వరకు సమావేశాలు.. 6న బడ్జెట్

హైదరాబాద్(శుభ తెలంగాణ): రాష్ట్ర శాసనసభ, శాసన మండలి బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ప్రసం గించనున్నారు. ఉభయ సభల సమావేశం మధ్యాహ్నం 12.10

వివరాలు 2లో..

- అనారోగ్యంతో బాధపడుతున్న ప్రముఖ దర్శకుడు
- సినీ, రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి,సంతాపం
- నేడు ఫిలించాంబర్‌కు పార్థివదేహం
- జుబ్లిహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు

# కళాతపస్వి కె.విశ్వనాథ్ కన్నుమూత





### అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన కె.విశ్వనాథ్

హైదరాబాద్(శుభ తెలంగాణ): కళాతపస్వి కె. విశ్వనాథ్ కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కె.విశ్వనాథ్ అపోలో ఆస్పత్రితో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. కె.విశ్వనాథ్ పట్ల సినీ పరిశ్రమ దిగ్భ్రాంతికి గురైంది. ఆయన మరణవార్త తెలిసి పలువురు సినీ ప్రముఖులు ఆయనకు సంతాపం తెలుపుతున్నారు. 1930 ఫిబ్రవరి 19న గుంటూరు జిల్లా రేపల్లెలో కాశినాథుని విశ్వనాథ్ జన్మించారు. గుంటూరు హిందూ కాలేజీలో ఇంటర్మీడియట్ కంప్లీట్ చేశారు. ఆంధ్రా యూనివర్సిటీలో బీఎస్సీ పూర్తి చేశారు. ఆ తర్వాత వాహిని స్టూడియోస్‌లో సౌండ్ ఆర్టిస్టుగా సినీ కెరీర్‌ను

వివరాలు 2లో..

## ఈడీ ఛార్జ్ షీటులో క్రేజీవాల్,కవిత పేర్లు


- ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో రెండో చార్జ్ షీట్.. కేజ్రీవాల్, మాగుంట, కవిత పేర్ల ప్రస్తావన
- సప్లిమెంటరీ చార్జ్ షీట్ లో 17 మందిపై అభియోగాలను మోపిన ఈడీ
- సాక్ష్యాలను ధ్వంసం చేసిన వారి జాబితాలో ఎమ్మెల్సీ కవిత పేరు
- కవిత 10 ఫోన్లు మార్చినట్లు ఈడీ వెల్లడి



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కీలక మలుపు చోటుచేసుకుంది. రెండో చార్జ్ షీట్ ను ఈ రోజు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసింది. ఇందులో మొత్తం 17 మందిపై అభియోగాలు మోపింది.

వివరాలు 2లో..

# దద్దరిల్లిన ఢిల్లీ



- అదానీ గోల్‌మాల్‌పై అట్టుడికిన పార్లమెంట్
- వాయిదా తీర్మానానికి విపక్ష పార్టీల పట్టు
- నిరాకరించిన లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మన్
- ఉభయ సభల్లో బీఆర్ఎస్ ఎంపీల ఆందోళన
- తోడు నిలిచిన కాంగ్రెస్, ఆప్, ఇతర విపక్షాలు
- జేపీసీ లేదా సీజేఐతో విచారణకు డిమాండ్
- పార్లమెంటు ఉభయ సభలు నేటికి వాయిదా

వివరాలు 2లో..

## జూలై 1న గ్రూపు-4 పరీక్ష



హైదరాబాద్(శుభ తెలంగాణ): గ్రూపు-4 నోటిఫికేషన్‌లో భాగంగా పరీక్ష తేదీని టీఎస‌పీఎస్సీ ప్రకటించింది. జూలై 1వ తేదీన రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నట్టు గురువారం వెల్లడించింది. రాష్ట్రంలో 8,180 గ్రూపు-4 పోస్టుల భర్తీ కోసం టీఎస‌పీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. గురువారం వరకూ 9,08,061 మంది దరఖాస్తు చేసుకోగా.. శుక్రవారం

వివరాలు 2లో..

## వనరులున్నా సంకల్పం కరువు



- భారత్‌లో ఎన్నికల కోసమే ప్రభుత్వాల పని
- అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం కరువు
- అందుకే పుష్కల వనరులన్నా వెనకబడ్డ భారత్
- దేశ పురోగతిలో తెలంగాణది కీలక స్థానం
- ఎన్‌హెచ్‌ఆర్డీ నేషనల్ సెమినార్‌లో కేటీఆర్

వివరాలు 2లో..

## బీఆర్ఎస్, ఆప్ బంధానికి లిక్కర్ స్కాం పునాది



హైదరాబాద్(శుభ తెలంగాణ): బీఆర్ఎస్, ఆప్ పార్టీల మధ్య బంధానికి ఢిల్లీ లిక్కర్ స్కాం పునాదని ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. తప్పు చేస్తే చట్టం నుండి ఎవరు తప్పించుకోలేరని, చట్టానికి ఎవరూ అతీతులు కారన్నారు. దర్యాప్తు సంస్థలు నిష్పక్షపాతంగా విచారణ జరుపుతాయని చెప్పారు. ప్రధాని మోడీ మహిళలకు పెద్దపీట

వివరాలు 2లో..

## ఈడీ ఛార్జిషీట్ కల్పితం



హైదరాబాద్(శుభ తెలంగాణ): :ఢిల్లీ లిక్కర్ స్కాం ఛార్జ్ షీటులో ఈడీ తన పేరు చేర్చడంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ఈడీ ఛార్జిషీట్ కల్పితమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా ఈడీ పనిచేయడం లేదన్న ఆయన.. అధికారంలో ఉన్న పార్టీ కోసం ఎమ్మెల్యేలను

వివరాలు 2లో..

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
శుక్రవారం | మేడ్చల్
3 ఫిబ్రవరి 2023
www.subhatelangana.in



# కళాతపస్వి కె.విశ్వనాథ్ కన్నుమూత

- మొదటి పేజి తరువాయి

మొదలుపెట్టారు. 1965లో వచ్చిన ఆత్మగౌరవం సినిమాతో ఇండస్ట్రీకి వచ్చిన కె.విశ్వనాథ్ ఎన్నో అద్భుతమైన చిత్రాలకు దర్శకత్వం వహించాడు. సిరిసిరిమువ్వ, శంకరాభరణం, సప్తపది, సాగరసంగమం, స్వాతిముత్యం, సిరివెన్నెల, శ్రుతిలయలు, స్వయంకృషి, స్వర్ణకమలం, సూత్రధారులు, స్వాతికిరణం వంటి ఎన్నో క్లాసికల్ చిత్రాలను ఆయన తెలుగు ప్రేక్షకులకు అందించారు. కేవలం దర్శకుడిగానే కాకుండా నటుడిగా కూడా తన సత్తాచాటాడు. శుభసంకల్పం సినిమాతో తొలిసారి వెండితెరపై కనిపించిన కె.విశ్వనాథ్.. వజ్రం, కలిసుందాంరా, నరసింహనాయుడు, సీమసింహం, నువ్వులేకనీను లేను, సంతోషం, లాహిరి లాహిరి లాహిరిలో, ఠాగూర్ వంటి పలు సినిమాల్లో మంచి పాత్రలతో మెప్పించారు. సినీరంగానికి ఆయన చేసిన కృషిగానూ ఎన్నో అవార్డులను కె.విశ్వనాథ్ అందుకున్నారు. 1992లో రఘుపతి వెంకయ్య పురస్కారం అందుకున్నాడు. కేంద్ర ప్రభత్వం నుంచి పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. 2016లో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు కూడా వచ్చింది.

# లిక్కర్ స్కాంలో ఢిల్లీ సీఎం

- మొదటి పేజి తరువాయి

ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్, వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్లను నమోదు చేసింది. అలాగే అభిషేక్ బోయిన్ పల్లి, అమిత్ అరోరా, శరత్ చంద్రారెడ్డి, విజయ్ నాయర్, బినయ్ బాబులతోపాటు కావోగాలి రెస్టారెంట్, ట్రైడెంట్ లిమిటెడ్, పెరమండ్ రిసార్ట్, పాపులర్ స్పిరిట్, అవంతికా కాంట్రాక్టర్స్, కేఎస్ జయం స్పిరిట్, బడ్డీ రిటైల్స్, స్పిరిట్ డిస్ట్రిబ్యూషన్, ఆర్మో మిక్స్ ఎకో సిస్టమ్ ల పేర్లను ప్రస్తావించింది. ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జ్ షీట్ ను ఢిల్లీ సీబీఐ కోర్టు పరిగణనలోకి తీసుకుంది. విచారణను ఫిబ్రవరి 23కి వాయిదా వేస్తూ, కేసులో నిందితులకు నోటీసులు జారీ చేసింది. లిక్కర్ స్కామ్ లో భాగంగా విచారించిన వారి జాబితాలో కవిత పేరును ఈడీ చేర్చింది. అలాగే సాక్ష్యాలను ధ్వంసం చేసిన వారి లిస్టులోనూ ఆమె పేరును ప్రస్తావించింది. కవిత 10 ఫోన్లు మార్చినట్లు పేర్కొంది. సౌత్ గ్రూప్ నుంచి 100 కోట్ల లావాదేవీలు జరిగినట్లు చార్జ్ షీట్ లో ఈడీ ప్రస్తావించింది. అభిషేక్ నుంచి రూ.30 కోట్లు విజయ్ నాయర్ కు బదిలీ చేసినట్లు తెలిపింది.

# ఈడీ ఛార్జిషీట్ కల్పితం

- మొదటి పేజి తరువాయి

కొనేందుకు, ప్రభుత్వాలను కూల్చేందుకు పనిచేస్తోందని ఆరోపించారు. మోడీ అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు ఈడీ 5000 ఛార్జిషీట్లు దాఖలు చేసిందని ఇందులో ఎంతమందికి శిక్ష పడిందో చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఈడీ దాఖలు చేసిన రెండో ఛార్జిషీటులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, వైసీపీ ఎంపీ మాగుంటతో సహా 17 మంది పేర్లున్నాయి. లిక్కర్ స్కాం ఆరోపణలు ఎదుర్కొంటున్న కవిత 10 సెల్ ఫోన్లు మార్చినట్లు ఈడీ ఛార్జ్ షీటులో ఆరోపించింది. సాక్ష్యాలు ధ్వంసం చేసిన వారిలో కవిత పేరును ప్రస్తావించింది. సౌత్ గ్రూపు నుంచి రూ.100కోట్ల లావాదేవీలు జరిగినట్లు దర్యాప్తులో గుర్తించామని స్పష్టం చేసింది. సమీర్ మహేంద్ర నుంచి విజయ్ నాయర్ భారీగా ముడుపులు అందుకోవడంతో పాటు కవిత సన్నిహితుడైన అరుణ్ పిళ్లై సైతం భారీగా ప్రయోజనం పొందిన విషయాన్ని ప్రస్తావించింది.

# బూట్లు పంపుతున్నా!

- మొదటి పేజి తరువాయి

పేర్కొన్నారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రాజెక్టులు, రైతుల పేరిట భారీగా అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. తెలంగాణలో కేసీఆర్ పాలనను అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తన పాదయాత్రను బీఆర్ఎస్ గుండాలే కావాలని అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. మళ్లీ ఓట్ల కోసం ఎమ్మెల్యేలు ప్రజల వద్దకు వస్తారని, ఎన్ని డబ్బులు ఇచ్చినా తీసుకొని ఓటు మాత్రం క్షేమం కోరే వైఎస్సార్‌టీపీకి వేయాలని సూచించారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం శంకరతండా వద్ద గురువారం సాయంత్రం 4.30 గంటలకు ప్రజా ప్రస్థానం పాదయాత్ర ప్రారంభమైంది. రెండు నెలల క్రితం ఆగిన చోటు నుంచే తిరిగిన తన పాదయాత్రను షర్మిల ప్రారంభించారు. తొలుత శంకరంతండా వద్ద ఏర్పాటు చేసిన వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లింగగిరి గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన తర్వాత ప్రజలను ఉద్దేశించి షర్మిల మాట్లాడారు. వైఎస్సాఆర్‌టీపీ అధికారంలోకి రాగానే ఇంటికో ఉద్యోగం కల్పించడంతోపాటు వ్యవసాయాన్ని పండుగ చేస్తామని హామీ ఇచ్చారు. ఇంట్లో ఉన్న వృద్ధులందరికీ రూ.3వేల పింఛన్ అందిస్తానన్నారు. అనంతరం పాదయాత్ర తోపనగడ్డతండా మీదుగా నెక్కొండ మండలం చేరుకుంది.

# జూలై 1న గ్రూపు-4 పరీక్ష

- మొదటి పేజి తరువాయి

వరకు చివరి గడువు ఉంది. జూలై 1న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1(జనరల్ స్టడీస్), అదే రోజు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పేపర్-2(సెక్రటేరియల్ ఎబిలిటీస్) పరీక్ష జరగనుంది. రెండు పేపర్లలోనూ 150 చొప్పున ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు ఒక్కో మార్కు చొప్పున రెండు పేపర్లు కలిపి 300 మార్కులకు పరీక్ష ఉంటుంది. ఆబ్జెక్టివ్ పద్ధతిలో నిర్వహించే పరీక్ష ఓఎంఆర్ బేస్డ్‌గా ఉంటుంది. ఈ పరీక్షలను ఇంగ్లిషు, తెలుగు, ఉర్దూ భాషల్లో నిర్వహించనున్నారు.

# బీఆర్ఎస్, ఆప్ బంధానికి లిక్కర్ స్కాం పునాది

- మొదటి పేజి తరువాయి

వేసి రాజ్యాంగ పదవుల్లో స్థానం కల్పిస్తుంటే.. కేసీఆర్, బీఆర్ఎస్ ఎంపీలు మాత్రం రాజ్యాంగ పదవుల్లో ఉన్న మహిళలను అగౌరవపరుస్తున్నారని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం బడ్జెట్ ను ప్రవేశపెట్టామని లక్ష్మణ్ అన్నారు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా రాష్ట్రానికి కేంద్రంనిధులు ఇస్తుందని స్పష్టం చేశారు. చిన్న, సన్నకారు రైతుల ప్రాధాన్యత పెంచేందుకు హైదరాబాద్ లో మిల్లెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా కోవిడ్, రష్యా- ఉక్రెయిన్ వార్ వల్ల ఇబ్బంది పడుతుంటే.. అన్ని దేశాలు భారత్ వైపు చూసేలా బడ్జెట్ ప్రవేశపెట్టామని లక్ష్మణ్ అభిప్రాయపడ్డారు. ప్రపంచదేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయంటే అందుకు మోడీనే కారణమన్నారు.

# కేసీఆర్ నాకు తండ్రితో సమానం

- మొదటి పేజి తరువాయి

రాజకీయాల్లో తండ్రి దేవేగౌడ తర్వాత తనకు అంతటి మార్గదర్శి కేసీఆరేనని స్పష్టంచేశారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో 24 జిల్లాల రైతులకు ఎంతో మేలు జరుగుతున్నదని, మిషన్ భగీరథ పథకం వల్ల ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందుతున్నదని తెలిపారు. సాగు, తాగు నీటి పథకాలను విజయవంతంగా అమలు చేయటంలో కేసీఆర్ అంకిత భావం, దృఢ సంకల్పం తనను ఎంతగానో ప్రభావితం చేశాయని పేర్కొన్నారు. కర్ణాటకలో తాము అధికారంలోకి వస్తే కాళేశ్వరం స్ఫూర్తితో ఐదేండ్లలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ పాలనలో కర్ణాటక తిరోగమనంలోకి మళ్లిందని విమర్శించారు. తిరిగి కర్ణాటకను ప్రగతి బాట పట్టించేందుకు కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తమకు మార్గదర్శకాలు అని స్పష్టంచేశారు.

# దద్దరిల్లిన ఢిల్లీ

జేపీసీ వేయాలి లేదంటే సీజేఐతో విచారణ చేపట్టాలి దేశ ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, ప్రపంచ దేశాల ముందు భారత్ ప్రతిష్ఠను దిగజార్చిన అదానీ గ్రూప్‌పై సమగ్ర విచారణ చేయాలి. ఈ ఆర్థిక సంక్షోభంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలి. లేదంటే సుప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ చేపట్టాలి. దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసే ఆర్థిక అంశం కాబట్టే వాయిదా తీర్మానం ఇచ్చి చర్చ జరుగాలని డిమాండ్ చేశాం. అదానీ షేర్లు 27 శాతం పడిపోయాయి. వ్యాపారస్తులు ప్రభుత్వ స్నేహితులు, అందుకే కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదు. వాయిదా తీర్మానం నోటీస్ ఆర్డర్‌లో లేదని చైర్మన్ పేర్కొనటం హాస్యాస్పదం. సభను ఆర్డర్‌లో పెట్టి చర్చ ప్రారంభించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని అర్థమైంది.

దేశ ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించి ప్రపంచంలో భారత ప్రతిష్ఠను దిగజార్చిన అదానీ గ్రూప్‌పై పార్లమెంట్‌లో చర్చించాలని బీఆర్ఎస్ ఎంపీలు డిమాండ్ చేశారు. గురువారం పార్లమెంట్ ఉభయ సభలు ప్రారం భం కాగానే రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు, పార్టీ లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వర్‌రావు అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదికపై చర్చ కు వాయిదా తీర్మానం నోటీసు ఇచ్చారు. బీఆర్ఎస్ ఇచ్చిన నోటీసులు ఉభయ సభల్లో తిరస్కరణకు గురయ్యాయి. దీంతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టారు. బీఆర్ఎస్ ఆందోళనకు మద్దతుగా కాంగ్రెస్ సహా ఇతర విపక్ష పార్టీలు కూడా గొంతు కలిపాయి. నిరసనలో పాల్గొన్నాయి. ప్రశ్నోత్తరాల సమయం చాలా ము ఖ్యమైందని, సభ్యులు అంతరాయం కలిగించొద్దని లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా సభ్యులను కోరారు. అయినా బీఆర్ఎస్ ఎంపీలు వెనక్కి తగ్గకపోవడంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మరోవైపు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి నెలకొన్నది. ఉదయం 11 గంటలకు చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ సభను ప్రారంభించగానే బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు వాయిదా తీర్మానం నోటీసులు ఇచ్చి చర్చకు పట్టుబట్టారు. రాజ్యసభ చైర్మన్ బీఆర్ఎస్ ఇచ్చిన తీర్మానాన్ని తోసిపుచ్చటంతో బీఆర్ఎస్ ఎంపీలు కేంద్రం తీరుపై నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌తోపాటు కాంగ్రెస్ సహా పలు పార్టీల సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేస్తున్నట్టు చైర్మన్ ప్రకటించారు. మధ్యాహ్నం 2 గంటలకు ఉభయ సభలు తిరిగి ప్రారంభమయ్యాయి. విపక్ష పార్టీల సభ్యులు తిరిగి వాయిదా తీర్మానానికి పట్టుబట్టారు. చర్చ జరగాల్సిందేనని తేల్చిచెప్పారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర స్థాయిలో సభ్యులు మండిపడ్డారు. ఎంపీ వెంకటేశ్ నేత స్పీకర్ పోడియం వద్దకు దూసుకుపోయారు. కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ ఎంపీల ఆందోళనలతో మిగితా ప్రతిపక్ష పార్టీల సభ్యులు జతకట్టారు. ఆందోళనల నేపథ్యంలో ఉభయ సభలు శుక్రవారం ఉదయం 11 గంటలకు వాయిదా పడ్డాయి. పార్లమెంట్ వాయిదా అనంతరం ఢిల్లీలో బీఆర్ఎస్ లోక్‌సభాపక్షనేత నామా నాగేశ్వర్‌రావు, ఎంపీలు కేఆర్ సురేశ్‌రెడ్డి, సంతోష్‌కుమార్, పోతుగంటి రాములు, జీ రంజిత్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి కే కేశవరావు మీడియాతో మాట్లాడారు.

# నేటి నుంచి అసెంబ్లీ

- మొదటి పేజి తరువాయి

గంటలకు మొదలవుతుంది. గవర్నర్ ప్రసంగం పూర్తి కాగానే ఉభయ సభలు వాయిదా పడతాయి. సాయంత్రం ఆయా రాజకీయ పార్టీల శాసనసభా పక్ష నేతలతో శాసనసభా వ్యవహారాల కమిటీ (బీఏసీ) సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ పనిదినాలను ఖరారు చేస్తారు. ప్రభుత్వం మాత్రం అసెంబ్లీ సమావేశాలను 14వ తేదీ వరకు నిర్వహించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ విషయాన్ని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వెల్లడించారు. సభ పూర్వపు సంప్రదాయాల ప్రకారం... గవర్నర్ ప్రసంగం అనంతరం ధన్యవాద తీర్మానం ప్రవేశపెడతారు. 4న ఈ తీర్మానం ప్రవేశపెట్టి సభ్యులకు మాట్లాడే అవకాశం కల్పిస్తారు. అదే రోజు ముఖ్యమంత్రి కేసీఆర్ తీర్మానానికి వివరణ ఇవ్వడంతో ముగించేస్తారు. 5న ఆదివారం సమావేశాలకు సెలవు ఉంటుంది. 6న రాష్ట్ర శాసనసభలో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు, శాసన మండలిలో శాసనసభా వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బడ్జెట్ ప్రవేశపెడతారు. అనంతరం సభ్యుల అధ్యయనం కోసం సభకు రెండు రోజుల పాటు విరామం ఇవ్వడం సంప్రదాయం. 7, 8 తేదీల్లో సభకు సెలవు ఇచ్చే అవకాశాలున్నాయి. 9న మళ్లీ పునఃప్రారంభం కాగానే బడ్జెట్‌పై చర్చ కొనసాగిస్తారు. అధికార బీఆర్ఎస్ సభ్యులతో పాటు, విపక్షాలైన కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం సభ్యులు మాట్లాడుతారు. ఏ పార్టీ ఎంతసేపు మాట్లాడాలన్న వివరాలను బీఏసీలో నిర్ణయిస్తారు. సభ్యులు బడ్జెట్‌పై లేవనెత్తిన సందేహాలు, సూచనలు, సలహాలకు సీఎం కేసీఆర్ లేదా ఆర్థిక మంత్రి హరీశ్ వివరణ ఇస్తారు. బడ్జెట్‌పై చర్చను 9న ఒక్కరోజే నిర్వహిస్తారా లేక 10న కూడా కొనసాగిస్తారా అన్నది తేలాల్సి ఉంటుంది. 9వ తేదీనే సభ్యుల ప్రసంగాలు పూర్తయితే... అదే రోజు సాయంత్రం వివరణ ఇచ్చేసి, బడ్జెట్‌పై చర్చ ముగించేస్తారు. లేదంటే 10న వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. ఆ తర్వాత 3 రోజుల పాటు వివిధ శాఖల డిమాండ్లపై చర్చ కొనసాగిస్తారు. ఈ డిమాండ్లపై ఎప్పటికప్పుడు మంత్రులు వివరణ ఇస్తారు. 11, 13, 14 తేదీల్లో ఇవి కొనసాగే అవకాశం ఉంది. 2023-24 ద్రవ్య వినిమయ బిల్లుకు 14న సభ ఆమోదం పొందుతారు. మొదటిరోజు గవర్నర్ ప్రసంగం కోసం శాసనసభ సచివాలయం ఏర్పాట్లు చేసింది. శాసనసభలో ఎమ్మెల్యేలతోపాటు ఎమ్మెల్సీలు కూర్చోవాల్సిఉండడంతో సీటింగ్ ఏర్పాట్లు చేసింది. ప్రస్తుతం శాసనసభలో నామినేటెడ్ సభ్యుడు స్టీఫెన్‌సన్‌తో కలిపి 120 మంది ఎమ్మెల్యేలు, మండలిలో 40మంది ఎమ్మెల్సీలు ఉన్నారు.

**గవర్నర్ ప్రసంగంపై ఆసక్తి**

శాసనసభలో గవర్నర్ తమిళిసై చేసే ప్రసంగంపైనే ఇప్పుడంతా ఆసక్తి నెలకొంది. రెండేళ్ల విరామం అనంతరం ఆమె మాట్లాడబోతుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. పైగా అనేక ఆటంకాలు, ఇబ్బందులను తోసిరాజని ప్రసంగానికి అవకాశమొచ్చింది. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ మధ్య వైరం నెలకొన్న నేపథ్యంలో ప్రసంగం ఉండడం సర్వత్రా చర్చకు దారితీస్తోంది. నిజానికి గవర్నర్ ప్రసంగం లేకుండానే ఈ బడ్జెట్ సమావేశాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ బడ్జెట్‌ను ఆమోదించకుండా గవర్నర్ ప్రభుత్వ కోర్టులోకి బంతిని నెట్టారు. దీంతో ప్రభుత్వం హైకోర్టు లంచ్ మోషన్ పిటిషన్ వేసింది. బడ్జెట్‌ను ఆమోదించేలా గవర్నర్‌కు సూచించాలని కోరింది. గవర్నర్ విషయంలో తాము జోక్యం చేసుకోమని, ఆదేశించజాలమని హైకోర్టు తేల్చిచెప్పింది. రాజ్‌భవన్, ప్రభుత్వ న్యాయవాదుల మధ్య కుదిరిన ఒప్పందం మేరకు గవర్నర్ ప్రసంగం ఖరారైంది. ఆ తర్వాతే గవర్నర్ బడ్జెట్ ముసాయిదాను ఆమోదించారు. ఈ ప్రసంగం ఎలా ఉండబోతుందన్నది చర్చనీయంగా మారింది. నిజానికి ప్రభుత్వం తయారు చేసి ఇచ్చే ప్రసంగ కాపీనే గవర్నర్లు చదువుతుంటారు. ఇందులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని విమర్శించే అయితే, వాక్యాలు ఉంటే ఆమె చదువుతారా లేదా అన్నది చర్చనీయంగా మారింది. చివరిగా 2020లో ఆమె ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించారు. 2021లో కొవిడ్ వల్ల ప్రసంగానికి అవకాశం లేకుండాపోయింది. 2022లో ఆమె ప్రసంగం లేకుండానే ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు నిర్వహించింది. ఈ సంవత్సరం కూడా అలాగే చేద్దామనుకున్నా న్యాయవాదుల అంగీకారం మేరకు ప్రసంగాన్ని పెట్టాల్సి వచ్చింది.

**ఈటల ప్రవేశంపై చర్చ**

హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు ఈసారైనా సభలో మాట్లాడే అవకాశం వస్తుందా అన్నది సందేహంగా మారింది. గతంలో స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆయన్ను సస్పెండ్ చేశారు. దీంతో ఆయన సమావేశాలు జరిగిన మూడు రోజులూ ఆయన సభకు దూరంగా ఉన్నారు. ఇప్పుడు ఆయన సభలో ప్రవేశిస్తే అధికార పక్షం నుంచి ఏవైనా ఆటంకాలు ఎదురవుతాయా అన్న చర్చ జరుగుతోంది.

**5న బడ్జెట్‌పై మంత్రివర్గ భేటీ**

రాష్ట్ర బడ్జెట్‌పై చర్చించేందుకు ఈనెల 5న రాష్ట్ర కేబినెట్ సమావేశం కానుంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన ఆదివారం ఉదయం 10.30 గంటలకు ప్రగతిభవన్‌లో కేబినెట్ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో 2023-24 వార్షిక బడ్జెట్‌పై చర్చించి... ఆమోదించనున్నారు. సమావేశం ముగిసిన అనంతరం అదేరోజు నాందేడ్‌లో జరగనున్న బీఆర్ఎస్ సభకు కేసీఆర్ వెళ్లనున్నారు.

# వనరులున్నా సంకల్పం కరువు

**హైదరాబాద్** : అమెరికా, జపాన్ వంటి దేశాల్లో ప్రభుత్వాలు ఆర్థిక పురోగతికి, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తే, మనదేశంలో మాత్రం రాజకీయాలకే ప్రాధాన్యమిస్తున్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖల మంత్రి కే తారకరామారావు అన్నారు. మనదేశంలో ప్రభుత్వాలు ఎన్నికల కోసమే పనిచేస్తుండటం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇతర దేశాల మాదిరిగా మనదగ్గర ప్రభుత్వాలు అభివృద్ధిపై దృష్టిసారిస్తే భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహిస్తున్న నేషనల్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ (ఎన్‌హెచ్ఆర్డీ) 25వ వార్షిక సమావేశంలో భాగంగా గురువారం జరిగిన 'డీకోడింగ్ ద ఎకనమిక్ ఫ్యూచర్' సదస్సులో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ పటంలో చిన్నగా కనిపించే జపాన్ అణుబాంబు దాడులకు గురైనా వెనుకడుగు వేయకుండా ప్రపంచంలో గొప్ప ఆర్థిక శక్తిగా ఎదిగిందని తెలిపారు. మనదేశంలో యువరక్తంతో కూడిన మానవ వనరులు 60 శాతానికిపైగా ఉన్నప్పటికీ.. చైనా, జపాన్, సింగపూర్‌లాంటి దేశాల కంటే ఆర్థికంగా వెనుకబడి ఉన్నామని ఆవేదన వ్యక్తంచేశారు. మనదేశంలో యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుందే తప్ప.. ఉద్యోగాలిచ్చే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే ఆలోచన చేయడం లేదని అన్నారు. శాంసంగ్, బీఎండబ్ల్యూ, ఎల్జీ లాంటి అంతర్జాతీయ బ్రాండ్లు అతిచిన్న దేశాల నుంచి వస్తున్నాయని, మనదేశంలో అలాంటివి ఎందుకు ఉత్పత్తి కావడం లేదని ప్రతి ఒక్కరూ ఆలోచించాలని సూచించారు. నిధుల కోసం అన్ని రాష్ట్రాలు ప్రతిపాదనలు పంపినా కేంద్ర బడ్జెట్‌లో ఒక్కపైసా ఇవ్వలేదని విమర్శించారు.

**దేశాభివృద్ధిలో తెలంగాణ కీలకపాత్ర**

దేశాభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం కీలకపాత్ర పోషిస్తున్నదని మంత్రి కేటీఆర్ తెలిపారు. పారిశ్రామికం, మౌలిక వసతులు, విద్య, ఉద్యోగ, వైద్య రంగాలన్నింటిలో మిగితా రాష్ట్రాలకంటే తెలంగాణ ముందున్నదని తెలిపారు. దేశ జీడీపీలో 5 శాతం తెలంగాణ నుంచే వెళ్తున్నదని పేర్కొన్నారు. ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇంక్లూజివ్ గ్రోత్ అనే నినాదంతో తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం వినూత్న పారిశ్రామిక విధానాన్ని అమలు చేస్తున్నదని చెప్పారు. టీఎస్‌బీపాస్ ద్వారా 15 రోజుల్లోనే పరిశ్రమల స్థాపనకు అనుమతులు ఇస్తున్నామని గుర్తుచేశారు. అమెజాన్, గూగుల్, ఉబర్ లాంటి అంతర్జాతీయ కంపెనీలు అమెరికా తర్వాత హైదరాబాద్‌లోనే క్యాంపస్‌లు ఏర్పాటు చేశాయని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ 24 గంటల తాగునీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని పేర్కొన్నారు. సముద్రమట్టానికి దాదాపు 650 మీటర్ల ఎత్తులో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు.

**ఆరోగ్య రంగంలో అద్భుతాలు**

ఆరోగ్య రంగంలో అనేక అద్భుతాలకు తెలంగాణ రాష్ట్రం వేదికగా మారిందని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రపంచ దేశాలను గడగడలాడించిన కొవిడ్ మహమ్మారిని ఎదుర్కోవడంలో తెలంగాణ ప్రభుత్వం సమర్థంగా పనిచేసిందని తెలిపారు. ప్రపంచానికి వ్యాక్సిన్లను ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ ఎదిగిందని చెప్పారు. ఇదంతా బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిన అత్యుత్తమ మౌలిక వసతుల ద్వారానే సాధ్యమైందని పేర్కొన్నారు. రాష్ట్రంలో జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీని ఏర్పాటుచేస్తున్నామని గుర్తుచేశారు. ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. కొత్తగా సూపర్ మల్టీ స్పెషాలిటీ దవాఖానలు నిర్మిస్తున్నామని తెలిపారు.

**నైపుణాభివృద్ధికి ప్రోత్సాహం**

పారిశ్రామికాభివృద్ధికి అనుగుణంగా మానవ వనరులను అభివృద్ధి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ (టాస్క్)ను ఏర్పాటుచేసి యువతకు శిక్షణ ఇస్తున్నామని వెల్లడించారు. ఎనిమిదేండ్లలో 7 లక్షల మంది విద్యార్థులకు టాస్క్‌లో శిక్షణ ఇచ్చామని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం గడిచిన 8 ఏండ్లలో హరితహారం ద్వారా 240 కోట్ల మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేసిందని తెలిపారు. పారిశ్రామిక విధానాలకు సమర్థంగా అమలుచేస్తూనే, పర్యావరణానికి సీఎం కేసీఆర్ అత్యంత ప్రాధాన్యమిచ్చారని వివరించారు. గురువారం మొదలైన సదస్సులో అనేక రాష్ట్రాల నుంచి హెచ్ఆర్ ప్రతినిధులు హాజరయ్యారు. శుక్ర, శనివారాల్లో కూడా సెమినార్ కొనసాగుతుంది.

# ఫార్ములా ఈ రేసింగ్‌కు సర్వంసిద్ధం..

హైదరాబాద్, : భాగ్యనగరం అంతర్జాతీయ ఫార్ములా ఈ రేసింగ్‌కు వేదికకానుంది. డిసెంబర్ లో ఇండియన్ రేసింగ్ లీగ్ పేరుతో ప్రాక్టీస్ చేసిన అనంతరం ఫార్ములా ఈ రేసింగ్ పోటీలకు వేదిక అయింది. శుక్రవారం నుంచి అసెంబ్లి సమావేశాలు ప్రారంభం, 17న నూతన సచివాలయం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటికే పటిష్టమైన ఏర్పాట్లను ప్రభుత్వం చేసింది. దీంతో పాటు 11,12 తేదీల్లో ఫార్ములా ఈ రేసింగ్ ఉండటంతో పటిష్టమైన బందోబస్తు మధ్య ఎన్టీఆర్ మార్గ్ ఉంది. ఫార్ములా ఈ రేసింగ్‌కు 21,000 వేలమంది వీక్షించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సందర్శకులకోసం ప్రత్యేకంగా 11 స్టాండ్లు, 7గేట్లను ఏర్పాటు చేస్తున్నారు. పార్కింగ్ కోసం 17 ప్రాంతాలను సిద్ధం చేశారు. 7వ తీదీనుంచి 12వతేదీవరకు ఎన్టీఆర్ మార్గ్ నుపూర్తిగా క్లోజ్ చేసి భద్రతసిబ్బంది ఆధీనంలోకి తీసుకోనుంది. ఫార్ములా ఈ రేసింగ్ కోసం ట్యాంక్ బండ్ పరిసరాల్లో 2.8 కిలోమీటర్ల ట్రాక్ నిర్మించారు. 18మలుపులతో ఉన్న ఈ ట్రాక్‌పై రేసింగ్ కార్లు దూసుకుపోనున్నాయి. ఇక ఈ రేస్‌లో 11జట్లు, 22మంది డ్రైవర్స్ పాల్గొననున్నారు. ప్రపంచంలోని ప్రధాన ప్రముఖ నగరాల నుంచి పోటీ చూసేందుకు వస్తున్న నేపథ్యంలో అనేక అంచెల భద్రత ఏర్పాటు చేశారు. పోలీసులు హెలీ క్యాప్టర్, డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. టిక్కెట్లు ఆన్ లైన్ లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఫార్ములా ఈ రేసింగ్ 2014 లో మొదటిసారిగా బీజింగ్ లో ఒలింపిక్ పార్క్ లో నిర్వహించారు. అప్పటినుంచి ఫార్ములా ఈ గ్లోబల్ ఎంటర్ టైన్ మెంట్ బ్రాండ్ గాఎదిగింది. ఈ ఫార్ములా కార్లలో మోటర్ ఒక ట్రాన్స్ మిషన్ ఉంటాయి. బ్యాటరీ నుంచి తీసుకున్న ఎలక్ట్రిసిటీ ని ఇన్వర్టర్ డైరెక్ట్ కరెంట్ (డిసి) నుంచి ప్రత్యామ్నాయ కరెంట్ గా (ఎసి) మారుస్తుంది. ఈ విద్యుత్ మోటార్ చక్రాలను తిప్పుతుంది. ప్రస్తుతం ఈ కార్లు గంటకు 280 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణించగలవు. 250 కెవి పవర్ ద్వారా 0 నుంచి 100 కిలోమీటర్ల వేగాన్ని కేవలం 2.8 సెకన్లలోనే అందుకుంటాయి.

# యాదవ జర్నలిస్టు గిరి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

- మోత్కూరు మున్సిపల్ చైర్మన్ భర్తపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
- తొర్రూరు డివిజన్ యాదవ జర్నలిస్టు కొమ్మనబోయిన యాకయ్య.



**తొర్రూర్ డివిజన్ :**యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు నవ తెలంగాణ రిపోర్టర్ గిరి యాదవ్ పై దాడి చేయించిన మోత్కూరు మున్సిపల్ చైర్మన్ భర్త పై, దాడి చేసిన అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తొర్రూరు డివిజన్ యాదవ జర్నలిస్టు కొమ్మనబోయిన యాకయ్య యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో యాదవ జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యాకయ్య మాట్లాడుతూ మున్సిపల్ ఛైర్మెన్ తనపై వార్త రాశాడన్న నెపంతో నవ తెలంగాణ మోత్కూరు రిపోర్టర్ గిరి యాదవ్ పై దాడి చేయడం బాధాకరమని.... ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మున్సిపల్ చైర్మన్ భర్త అనుచరులు విలేకరి ఇంటి మీదకు వచ్చి దాడి చేయడం అమానుషమని... విలేకరిని కొట్టి, గిరి భార్య, తల్లి పట్ల అనుచితంగా ప్రవర్తించడం హేయమైన చర్య అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తొర్రూరు డివిజన్ యాదవ జర్నలిస్టుల పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.
రాష్ట్ర కేంద్రంలో ఈ విషయంపై యాదవ జర్నలిస్టుల ఆధ్వర్యంలో పోలీసు ఉన్నతాధికారులకు చరవాణి ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందని... అయినా కూడా నిందితులపై కేసులు నమోదు చేయని పక్షంలో న్యాయ పోరాటానికైనా వెనక్కి తగ్గేది లేదని హెచ్చరించారు. ఈ విషయంలో గిరి యాదవ్ కు యాదవ జర్నలిస్టులందరూ తోడుగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ యాదవ జర్నలిస్టులు బట్టమేకల కృష్ణ యాదవ్, చేను రామకృష్ణ యాదవ్, ఎర్రబోయిన మురళి యాదవ్, తండ సురేష్ యాదవ్, పయ్యావుల ప్రవీణ్ యాదవ్, జెనిగల రాజశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రధాని నరేంద్రమోదీ కి పాలాభిషేకం



**తొర్రూర్ డివిజన్ :**దేశ బడ్జెట్ లో ప్రధాన మంత్రి విశ్వకర్మ కౌశల్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టి విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి ప్రోత్సహిస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్ర పటానికి తొర్రూరు లో తెలంగాణా రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తంగళ్లపల్లి సోమయ్య చారి మాట్లాడుతూ దేశంలోనే ఏ ప్రభుత్వం గుర్తించని సందర్భంలో విశ్వకర్మ వృత్తికారుల కోసం విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయమని అన్నారు, అణగారినవర్గాల్లో న్యాయం చేస్తున్న మోదీ కి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్ నాయకులు చెన్నోజు విజయ్ కుమార్, ముత్తోజు వినయ్ శర్మ, కల్లూరి కుషాల్, దేవరకొండ విష్ణు, కల్లూరి వెంకన్న, కల్లూరి నాగన్న, గజ్జెల ఉపేంద్ర చారి, వి. సోమన్న, గజ్జెల వెంకన్న తదితరులు పాల్గొని పాలాభిషేకం నిర్వహించారు.

# పేద బిడ్డల విద్యకు చేయూతనందించాలి

- వెలికట్ట పంచాయతీ కార్యదర్శి రమేష్



**తొర్రూర్ డివిజన్ :**

- గురువారం మండలంలోని వెలికట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు వార్డు సభ్యుడు ప్రతి కంఠం దేవేందర్ రాజు సహకారంతో అల్పాహారం అందజేశారు.
- వారం రోజులపాటు అల్పాహారం అందించేందుకు దేవేందర్ రాజు ముందుకు వచ్చారు.

**ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ.....**

- ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద బిడ్డలు ప్రతిభలో ఎవరికి తీసి పోరని, వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు. పదవ తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధమవుతున్న పేద విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. పేద బిడ్డల ఆకలి బాధ తీర్చేందుకు స్థానికుల తోడ్పాటు ఎనలేనిదని తెలిపారు.
- ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీకొండ యాకన్న, హెచ్‌ఎం శ్రీనుబాబు, వార్డు సభ్యులు ధీకొండ రజిత,ధీకొండ రాధిక, పబ్బాల రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశానికి బీఆర్ఎస్సే ప్రత్యామ్నాయం

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్ని విధాలా విఫలమైందని, బీఆర్ఎస్సే ప్రత్యామ్నాయమని దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. గురువారం నిర్మల్ జిల్లా భైంసాలో మహారాష్ట్రకు చెందిన నాయకుడు డీబీ పటేల్ ఇంట్లో మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. దేశం నుంచి బీజేపీని తరిమికొట్టేందుకు కేసీఆర్ సిద్ధమయ్యారని తెలిపారు. ఈ నెల 5న (ఆదివారం) మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించామని, అక్కడి ప్రజలకు తెలంగాణ పథకాలను వివరిస్తున్నామని చెప్పా రు. కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాలను నిరాశ పరిచిందని విమర్శించారు. సామాన్య ప్రజల నడ్డివిరిచి, కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేవిధంగా ఉన్నదని మండిపడ్డారు. సమావేశంలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, మురళీగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పీ కృష్ణ, సంజీవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిజంలో డాక్టరేట్ పొందిన కృష్ణుడు





- ప్రతినిత్యం చదువులో లక్ష్యసాధన కొరకు పట్టు విడవని విక్రమార్కుడు బంటు కృష్ణ
- డాక్టరేటు ను తల్లిదండ్రులకు అంకితం

- సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన బంటు కృష్ణయ్యకు పొట్టిశ్రీరాములు
- తెలుగు యూనివర్సిటీ జర్నలిజంలో పిహెచ్.డి (డాక్టరేట్) ప్రకటించింది. తెలుగు
- న్యూస్ ఛానల్స్లో ఉదయం ప్రసారమయ్యే రాజకీయ చర్చలు-ఒక అధ్యయనం'
- అన్న పరిశోధనాంశంతో ఆచార్య కడియాల సుధీరకుమార్ పర్యవేక్షణలో పిహెచ్.డి
- విద్యార్థి బంటు కృష్ణయ్య తన పరిశోధనను పూర్తి చేశారు. వైవా కార్యక్రమానికి
- సామాజిక తదితరశాస్త్రాల పీఠాధిపతి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య
- మురళీకృష్ణ, గైడ్ ఆచార్య కె. సుధీర్ కుమార్, ఎక్స్ ర్నల్ ఉస్మానియా
- యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్ కుమార్, జర్నలిజం శాఖాధిపతి ఆచార్య
- వెంకటేశం, ఎగ్జామినేషన్స్ బ్రాంచ్ బాలకోటేశ్వరీ తదితరులు హాజరయ్యారు.
- ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన బంటు కృష్ణ మాట్లాడుతూ తన పిహెచ్.డి
- విజయవంతంగా పూర్తికావడానికి సహకరించిన ప్రస్తుత పొట్టిశ్రీరాములు తెలుగు
- యూనివర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్ రావు, పూర్వ ఉపాధ్యక్షులు
- ఆచార్య ఎస్వి సత్యనారాయణ, రిజిస్ట్రార్ ఆచార్య బట్టు రమేష్, సామాజిక
- తదితర శాస్త్రాలపీఠం డీన్ ఆచార్య మురళీకృష్ణ, తన గైడ్, గురువర్యులు ఆచార్య
- కె. సుధీర్ కుమార్, పి ఆర్ ఓ శ్రీనివాస్ గౌడ్, జర్నలిజం డిపార్ట్మెంట్ రవీందర్ రెడ్డి,
- యూనివర్సిటీ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి, తన తోటి విద్యార్థులకు
- కృతజ్ఞతలు తెలిపారు. బంటు కృష్ణయ్య జర్నలిజంలో డాక్టరేట్ పొందడంపట్ల
- పలువురు అధ్యాపకులు, యూనివర్సిటీ సిబ్బంది, మిత్రులు, కుటుంబసభ్యులు
- హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.
- లక్ష్యం విడువని పట్టుదల
- సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన
- బంటు కృష్ణయ్య టైప్రైటింగ్ హైయ్యర్ (గ్రేడ్స్), షార్ట్హ్యాండ్, కంప్యూటర్
- పిజిడిసిఏతోబాటు 1995లో రాజనీతిశాస్త్రములో పిజి పూర్తి చేసిన అనంతరం
- వివాహం జరిగాక చదువుకు ఎన్నో ఆటంకాలు వచ్చినా జర్నలిస్టు వృత్తిని
- ఎంచుకుని చదువు అభ్యసించడం మాత్రం వదలలేదు. ఒకవైపు జర్నలిస్టుగా
- రాణిస్తూనే ఎం.ఏ తెలుగు, ఎంసిజె, టివిజె, ఎం.ఫిల్ జర్నలిజం, తదుపరి పిహెచ్.డి జర్నలిజం పూర్తి చేశారు.
- మెడిసన్ డాక్టర్ కాబోయి... తత్వశాస్త్రములో డాక్టరేట్ పొంది....
- వాస్తవానికి ఇంటర్ బైపిసి పూర్తి చేసిన అనంతరం 1987లోనే ఎంసెట్
- రాయడంతో ఎంబిబిఎస్ క్వాలిఫై కాగా ఇంటర్లో ఒక మార్కుతో ఫిజిక్స్
- ఫెయిల్ కావడంతో మెడిసన్ చదివే అవకాశం ఆ విధంగా కోల్పోవాల్సివచ్చింది.
- అయినప్పటికీ పట్టువదలని అకుంఠితదీక్ష, కఠోరశ్రమ ఒకవైపు సంసారం,
- మరోవైపు బతకడానికి 28 సంవత్సరాలుగా జర్నలిజం వృత్తి, (వృద్ధులైన తన
- అమ్మ, అయ్యల యోగక్షేమాలు) ఈ రెండు వృత్తులతో కత్తిమీద సాము చేస్తూ
- ఎలాగైనా డాక్టర్ కావాలనే సంకల్పంతో ముందుకుసాగుతూ విజయవంతంగా
- పిహెచ్.డి పూర్తి చేశారు. 2022 జూన్ 30న రాష్ట్ర ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ ఆర్థిక..వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు చేతుల మీదుగా హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అందుకోవడం తన జీవితంలో మరచిపోలేని మైలురాయిగా కృష్ణ చెప్పారు.ప్రస్తుతం ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ (ఇండిపెండెంట్ జర్నలిస్ట్)గా,
- తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియూడబ్ల్యూజె (ఐజెయు)
- సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు.
- ఈ డాక్టరేట్ డిగ్రీ తల్లిదండ్రులకు అంకితం
- తనకు జన్మనిచ్చి చదివించి సమాజంలో ఈ స్థాయిలో ఉండడానికి
- కారకులైన తన తల్లిదండ్రులకు ఈ డాక్టరేట్ డిగ్రీని అంకితం చేస్తున్నట్టు ఈ
- సందర్భంగా డాక్టర్ బంటు కృష్ణ మాట్లాడుతూ చెప్పారు. ఎన్నో కష్టనష్టాలకోర్చి
- నిరక్షరాస్యులైన తన తల్లిదండ్రులు తాము పడుతున్న కష్టాలు తమ పిల్లలు
- పడొద్దనే ఒక గొప్ప ముందుచూపుతో ఎంత శ్రమకైనా ఓర్చుకుని తమ సంతానం
- గొప్పవారు కావాలని కోరుకుంటారని, అలాంటి తల్లిదండ్రులుండడం తన
- అదృష్టమని, అయితే ఇటీవల తన తండ్రి మరణించడం తనకు తీరనిలోటని
- అన్నారు. తాను ఎన్ని ఇబ్బందులు పడుతున్నా తనకు తోడుగా ఉండి మానసిక
- స్థైర్యాన్ని, ధైర్యాన్ని అందించిన తన జీవిత సహచరి బంటు అనసూయ, పెద్దోడు
- సూర్యచంద్ర, చిన్నోడు గౌతంకృష్ణ ( ఎంసిఏ)లకు, తన ప్రాణమిత్రులు, జాన్
- జిగినీలకు, స్నేహితులకు, జర్నలిస్టులకు, బంధువులకు కృతజ్ఞతలు
- తెలుపుతున్నానన్నారు.
- చదువుద్వారానే విజ్ఞానం.. వికాసం..!!
- ప్రతివారు తమ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే చదువును
- వదలవద్దని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మహాశయుడు.
- చెప్పినబాటలో నడవాలని, బుద్ధుడి మార్గాన్ని అనుసరిస్తూ సాహుమరాజ్,
- ఛత్రపతి, పూలే, సావిత్రిబాయి, పెరియార్, దాండ్గేబాబా ఆలోచనలతో కుల, మత,
- వర్గ, వర్ణరహిత సమాజం కోసం కృషి చేయాలని బంటు కృష్ణ కోరారు.
- ఉన్నంతలో తోటివారికి సహాయపడాలని, ఆపదలో ఉన్నవారిని
- ఆదుకోవాలని విజయవంతమైన జీవితంకంటే తృప్తిమయమైన జీవితం చాలా
- గొప్పదని, సందేహమే జిజ్ఞాసకు మూలమని, ప్రశ్నించే తత్వమే విజ్ఞానానికి పునాది
- అని, ఆకాంక్షించారు. సామాజిక రుగ్మతలపట్ల పోరాటం చేస్తూ మూఢనమ్మకాలను
- విడనాడాలని, సైన్స్ నానాటికి మారుతున్న ఆధునిక ధోరణులను అర్థం చేసుకుని
- హేతువాద, మానవవాదంతో ముందుకుసాగాలని అభిలాషించారు. త్వరలోనే
- సమాజశాస్త్రంలో పిజి, ఎల్ ఎల్బీ డిగ్రీని కూడా పూర్తి చేస్తానని ధీమా వ్యక్తం
- చేశారు. తన ఉన్నతికి సహకరించిన, సహకరిస్తున్న పెద్దలందరికి పేరు పేరునా
- వందనాలు తెలిపారు.

# ఎదురులేని కిశోరుడు

| పబ్లిక్ పల్స్ సర్వే రిపోర్ట్ | జనం సాక్షి సర్వే రిపోర్ట్ | సూర్యాపేట టైమ్స్ సర్వే రిపోర్ట్ |
|---|---|---|
| BRS ; 59.85 | BRS. 61.21 | BRS. 72.15 |
| INC ; 30.76 | INC. 29.49 | INC. 21.67 |
| BJP ; 04.57 | BJP. 04. 13 | BJP. 03.13 |
| BSP ; 02.69 | BSP . 03.11 | BSP . 02.15 |
| Other μμ S ; 02.12 | Other μμ S.02.06 | Other μμ S02.00 |

- సర్వేలని కిశోరుడు వైపే
- తుంగతుర్తి నియోజకవర్గ సర్వేలు
- బారి మెజార్టీ దిశగా గాదరి.
- తుంగతుర్తి అభివృద్ధికి ఆద్యంపోసిన మహానేత.
- మూడవ సారి "పట్టం" కట్టడానికి సిద్ధమైన తుంగతుర్తి ప్రజలు.
- ఎమ్మెల్యే గారికి ఒక్కరూ ఓటు వెయ్యాలి అని చెప్పవలసిన అవసరం లేదు ప్రజలు తమంతట తామే కిషోర్ గారికి ఓటు వేసి గెలిపించుకుంటాము.
- గాదరి మా ఇంటి బిడ్డ అంటున్న నియోజకవర్గ ప్రజలు.



**అడ్డగుడూర్ మండల :**జరిగిన సర్వేలు అన్ని "గాదరి వైపే" విజయసంకేతాలు చెబుతున్న తుంగతుర్తి ప్రజలు గతంలో ఉన్న తుంగతుర్తి నియోజకవర్గ, రాజకీయ నాయకుల చేసిన నీతిమాలిన కుట్రపూరితమైనా, కుళ్లు, ఫ్యాక్షన్, రాజకీయాలకు విముక్తి కలిగించి స్వేచ్ఛను ప్రసాదించిన నాయకుడు ఆయన చేస్తున్న అభివృద్ధికి తుంగతుర్తి ప్రజల మీద ఎమ్మెల్యే గారు చూపిస్తున్న వాత్సల్యానికి ప్రతి ఒక్కరూ దాసోహం బీడుబారి రక్తపుటేరులు కలిగిన తుంగతుర్తి నియోజకవర్గాన్ని గోదావరి నది జలాలతో పచ్చని పంటపొలాలను చేసి రైతు కళ్ళలో సంతోషం చూస్తున్న నాయకుడు వర్గాలతో ఛిద్రం అయిపోయి అడుగంటుకుపోయిన ప్రధాన ప్రతిపక్షం, బలహీనమైన నాయకుడు ఉలుకుపలుకు లేని ప్రతిపక్షం, ఉసేరగని పార్టీలు ఇప్పటి వరకు జెండా కూడా కనిపించకుండా అస్సలు ఆచూకీ కూడా లేని చిన్న చితక పార్టీలు ఎమ్మెల్యే గారిని తుంగతుర్తి ప్రజలు ప్రత్యక్షంగా నేరుగా ఎక్కడ అయినా కలిసే వెసులుబాటు కలిగించిన మహానాయకుడు మన కిశోరుడు ప్రజలతో మమేకమై ప్రజలతో ఉంటూ ప్రజాసంక్షేమం కోసం అనునిత్యం పాటుపడుతున్న మహానేత మన గాదరి అని అనుకుంటున్న తుంగతుర్తి ప్రజానీకం.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి.

- యూజెడబ్ల్యూఏ రాష్ట్ర కన్వీనర్ మొగురం రమేష్.
- యుజేడబ్ల్యుఏ రాష్ట్ర కో-కన్వీనర్ గా కే. యాకయ్య యాదవ్



**న్యూస్ ఇండియా తెలుగు ఫిబ్రవరి 2 (తొర్రూర్ డివిజన్ రిపోర్టర్ డి వీరాంజనేయులు)** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేయాలని యునైటెడ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ యూజెడబ్ల్యూఏ రాష్ట్ర కన్వీనర్ మొగురం రమేష్ అన్నారు. యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ (యుజేడబ్ల్యుఏ) తెలంగాణ రాష్ట్ర కో-కన్వీనర్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జిగా మహబూబాద్ జిల్లా తొర్రూరు పట్టణానికి చెందిన కొమ్మనబోయిన యాకయ్య యాదవ్ ను యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ (యుజేడబ్ల్యుఏ) రాష్ట్ర కన్వీనర్ మొగురం రమేష్ నియమించారు. ఈ సందర్భంగా యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ మొగురం రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో యూజెడబ్ల్యూఏ ను బలోపేతం చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉమ్మడి వరంగల్ జిల్లాలో జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. నూతనంగా నియమకమైన కోమ్మనబోయిన యాకయ్య యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి తగిన న్యాయం చేస్తానని.... ఉమ్మడి వరంగల్ జిల్లాలో యూజెడబ్ల్యుఏ ను బలోపేతం చేస్తాననని.... వర్కింగ్ జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా రాత్రనకా పగలనకా సమస్య పరిష్కారం కోసం శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# తెలంగాణ స్టేట్ జర్నలిస్టుల అసోసియేషన్(టీఏస్ జేఏ) క్యాలెండర్ ఆవిష్కరించిన

- తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ
- జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చిన టీఎస్ జెఏ రాష్ట్ర నాయకులు యాదగిరి, రాఘవేంద్ర, నరసింహులు
- ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణతో జర్నలిస్టుల సమస్యలపై చర్చిస్తున్న టీఎస్ జేఏ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి




తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ను తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ హైదరాబాద్ ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని టీఎస్ జేఏ నాయకులు అల్లం నారాయణ కు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ న్యాయం జరిగే విధంగా ఆలోచిస్తామని చర్యలు చేపడుతామని అల్లం నారాయణ టీఎస్ జేఏ నాయకులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి రాష్ట్ర, ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర యాదవ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి నరసింహులు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సాలగ్రామ గిరి తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ కావ్య పై ఎందుకు అవిశ్వాస తీర్మానం పెట్టాల్సి వచ్చింది

# కురుమలు ఎందుకు తిరుగుబా టు




**మేడ్చల్ జిల్లా** : నూతనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేసిన పురపాలక సంఘాలలో జవహర్ నగర్ పురపాలక సంఘం ఒకటి. మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో పిన్నవయసులో మేయర్ గా మేకల కావ్య ఎన్నికై రాష్ట్రంలో సంచలనం సృష్టించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సుపరిచితులే. రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో ఉన్న ఈ పురపాలక సంఘం మేయర్ పై సాక్షాత్తు బిఆర్ఎస్ కార్పొరేటర్ లు అవిశ్వాస తీర్మానం పెట్టడం, మంత్రి చామకూర మల్లారెడ్డి మాటకూడా లెక్క చేయకపోవడం,పదవిపై ఆకాంక్షతో వేరేమైనా కారణాలు ఉండవచ్చు ఏదిఏమైనా సరే తెలంగాణాలోనే కాకుండా యావత్ భారత దేశంలో చిన్న వయసులో మేకల కావ్య మేయర్ పీఠంపై కూర్చోవడం రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరు అభినందించారు.

మచ్చ లేని మేయర్ గా కావ్య ప్రశంశలు అందుకున్న తరుణంలో కొందరు స్వార్థం కోసం కార్పొరేటర్ లకు కేవలం పదవి వ్యామోహం కారణంగా చిన్నవయసులో మేయర్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కావ్య కురుమ సామాజిక వర్గానికి చెందడం, అందులో ఆమెపై అవిశ్వాస ప్రవేశ పెట్టడం ముఖ్యంగా మేడ్చల్ జిల్లా కురుమ సంఘం నాయకులు, సభ్యులు తీవ్ర స్థాయిలో నిరసనలకు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు చీర సురేష్,ఉప్పల్ నియోజకవర్గం కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి చౌదరిపల్లి పర్వతాలు, బోయిన్ పల్లి కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి గవ్వల శ్రీనివాసులు, అలాగే బాలాజీ నగర్ కురుమ సంఘం నేతలు బాలస్వామి చిక్కంద్ర,ఆలేటి రమేష్,కోరె మల్లేష్,మండల సురేందర్,బీడ మల్లేశం,పెద్దల శీను, సువర్ణ సత్యనారాయణ,కమల భాస్కర్,సదానందం లింగం ఎల్లయ్య మీనయ్య తదితర నేతలు అవిశ్వాసంపై తీవ్రంగా ఖండిస్తు గురువారం నాడు మహా ధర్నా నిర్వహించారు.కార్పొరేటర్ లు తక్షణం పెట్టిన అవిశ్వాస తీర్మానం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పూనుకుంటామని, ఇండ్లను ముట్టడిస్తామని కూడా వారు హెచ్చరిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ,మల్ రెడ్డి రంగారెడ్డి గూర్చి అనుచిత వాక్యాలు చేస్తే ఖబర్దార్.....



- బంటి చేస్తున్న ప్రగతి నివేదన యాత్ర కాదని సొంత ఆవేద యాత్ర అని ఎద్దేవ
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఓడిపోతాననే భయంతోటే నివేదన యాత్ర
- ఎమ్మెల్యే ఇప్పటికే అనేక వివాదాల్లో చిక్కుకొని రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం తెలిసిందే
- మల్రెడ్డి రంగారెడ్డి పరామర్శించి,
- కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని,న్యాయం జరగాలని అడగడంలో తప్పేంట
- అవసరమైతే యాత్రను అడ్డుకుంటం ఖబర్దార్ అని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు

**ఇబ్రహీంపట్నం,** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని గురువారం వైష్ణవి గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఆనంద్ కుమార్ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు.జిల్లా అధికార ప్రతినిధి కొంద్రు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గడ్డ మల్లయ్య గూడలో ఒక వ్యక్తి ప్రమాదానికి గురై మృతిచెందితే కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్రెడ్డి రంగారెడ్డి పరామర్శించి,బాధిత కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని,న్యాయం జరగాలని అడగడంలో తప్పేంటని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఎల్లప్పుడూ పోరాడుతుందని పేద ప్రజలకు అన్యాయం చేస్తే సహించలేదన్నారు.మల్ రెడ్డి రంగారెడ్డిపై అనుచత వాక్యాలు చేసిన మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి మరొకసారి నోరు జారితే సహించలేదన్నారు.మల్ రెడ్డి రంగారెడ్డి ఇప్పటికే రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసాడని,వయసులో కూడా పెద్దవాడైన ఆయనపై ఈ విధమైన దూషణలు చేయడం అమానుషమన్నారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జడల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బంటి చేస్తున్న ప్రగతి నివేదన యాత్ర కాదని సొంత ఆవేద యాత్ర అని ఎద్దేవ చేశారు. వచ్చే ఎన్నికల్లో తనకు బీఫామ్ రాదనే ఉద్దేశంతోనే ఈ విధమైన పాదయాత్రలకు పునుకున్నాడని, ఇప్పటికే ఆయన అనేకచోట్ల భూకబ్జాలు,దళితుల భూములను లాక్కోవడం కోటానుకోట్ల సంపాదించడం జరిగిందనిన్నారు. ఎమ్మెల్యే ఇప్పటికే అనేక వివాదాల్లో చిక్కుకొని రాష్ట్రవ్యాప్తంగా మీడియాలో వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందేనని, మల్రెడ్డి రంగారెడ్డి నిప్పులాంటి నిజాయితీ గల మనిషియని,పేదల పాలిట ఆపద్బాంధవుడనిన్నారు. మరొకసారి మల్రెడ్డి రంగారెడ్డి పై,కాంగ్రెస్ పార్టీ పై,కార్యకర్తల పైన గాని అనుతమైన వాక్యాలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు సహించలేరని అవసరమైతే యాత్రను అడ్డుకుంటం ఖబర్దార్ అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్,మున్సిపల్ ఉపాధ్యక్షులు పంది యాదగిరి,జిల్లా ఉపాధ్యక్షులు ఎండి గౌస్ పాషా,మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు పబ్బే శ్రీను,సొప్పరి రవి కుమార్,ఇబ్రహీంపట్నం సోషల్ మీడియా ఇంచార్జి గోవర్ధన్ రెడ్డి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాయి తేజ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంకాల కరుణాకర్,సీనియర్ నాయకులు చెనమోని యాదగిరి, కౌన్సిలర్ మోహన్ నాయక్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల మేకల పెంపకదారుల అధ్యక్షుని ఎన్నిక

- మేకల రమేష్ ఆధ్వర్యంలో అధ్యక్షుని ఎన్నిక,
- జిల్లా కేంద్రం నుండి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మేటి మహేందర్, శోభన్ బాబు రమేష్, వారి ఆధ్వర్యంలో ఎన్నిక చేయడం జరిగింది,

గుర్రం ప్రభాకర్ జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో ఎడునుతుల గ్రామానికి చెందిన మధ్యబోయిన నర్సయ్య గొర్రెల మేకల సంఘానికి కొడకండ్ల మండల కేంద్రం నుండి ఎంపిక చేయడం జరిగింది, ప్రధాన కార్యదర్శిగా బొమ్మెర బోయిన బిక్షపతి, ఉపాధ్యక్షులు నక్క అశోక్, కమిటీ మెంబర్లను ఎన్నుకోవడం జరిగింది, కొడకండ్ల గ్రామల అధ్యక్షులు మహేందర్ శ్రీను,లింగయ్య,వెంకటరత్నం, మరియు తదితరులు పాల్గొనడం జరిగింది ,

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవం

- తెలంగాణ ఈజీఎస్ ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేసిన మంత్రి ఎర్రబెల్లి
- తెలంగాణ ఈజీఎస్ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ
- దేశవ్యాప్తంగా ఉపాధిహామీ కింద తెలంగాణ ప్రభుత్వమే అత్యంత ప్రజోపయోగ పనులు చేసింది
- అన్ని వర్గాల సంక్షేమం కోసం సిఎం కేసిఆర్ నిత్యం కృషి చేస్తున్నారు
- పథకాలను విజయవంతం చేయాలి..సిఎం కేసిఆర్ ను కాపాడుకోవాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పేదలు, కూలీలు వలసలు వెళ్ల కూడదు, ఆకలికేకలు ఉండకూడదు, ఆత్మహత్యలకు పాల్పడకూడదనే సదుద్దేశ్యంతో వచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నేటికి సరిగ్గా 17 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటిసరఫరా శాఖల మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారు నేడు మంత్రుల నివాసంలో తెలంగాణ ఈజీఎస్ ఉద్యోగులతో కలిస్ కేక్ కట్ చేశారు. తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ముఖ్యమంత్రి కేసిఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రజోపయోగ పనులు చేసిందని, దీనిని కేంద్ర ప్రభుత్వం స్వయంగా కొనియాడిందని, ఇందుకు ఉద్యోగులు, సిబ్బంది, కూలీలకు అభినందనలు తెలిపారు.

దేశవ్యాప్తంగా పేదలకు, కూలీలకు ఉపాధి హామీ అందిస్తున్న ఈ పథకాన్ని ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం ఏటా నిధులకు కోత పెడుతూ నిర్వీర్యం చేస్తోందని తెలిపారు.

రానున్న ఆర్థిక సంవత్సరం 2023-24కు బుధవారం పార్లమెంట్ లో ఆర్థిక శాఖామాత్యులు శ్రీమతి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో గ్రామీణ ఉపాధి పథకానికి 89వేల కోట్ల నుంచి 60వేల కోట్ల రూపాయలకు బడ్జెట్ తగ్గించారని, ఇది పేదల, కూలీల వ్యతిరేక కేంద్ర విధానాలకు నిదర్శనం అన్నారు.

ముఖ్యమంత్రి కేసిఆర్ గారు ఈ రాష్ట్రంలో అన్ని వర్గాల సంతోషం కోసం అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, వాటన్నింటిని విజయవంతం చేయడం కోసం భాగస్వాములంతా అంకితభావంతో పనిచేయాలని, ముఖ్యమంత్రి కేసిఆర్ గారిని కాపాడుకోవాలని కోరారు.

తెలంగాణ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉద్యోగుల క్యాలెండర్ 2023 ను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆవిష్కరించారు. కూలీలకు ఉపాధి కల్పించేందుకు పనిదినాలు పెంచాలని కేంద్రాన్ని కోరినట్లు వారికి తెలిపారు. కానీ కేంద్రం పనిదినాలు పెంచకుండా, నిధులు ఇవ్వకుండా కూలీల పొట్టగొడుతోందని, పేదల ఉసురుముడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలు, ఉద్యోగుల సంక్షేమానికి నిత్యం కృషి చేస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారికి సంఘం ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లి, విజయవంతం చేసేందుకు చిత్తశుద్దితో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్- ఏ.లింగయ్య, కో చైర్మన్లు- అంజిరెడ్డి, విజయ్ కుమార్, వెంకట్రామిరెడ్డి, మోహన్ రావు, తంగేళ్ల రఘు, జానగిరి, చరణ్ సింగ్, సుదర్శన్ మరియు టి.సి.ఓస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీటీసీ జన్మదినం సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి సామాగ్రి అందజేత

### ఎమ్మెన్నార్ యువసేన అధ్యక్షుడు టేకుల కమలాకర్ రెడ్డి






**ఇబ్రహీంపట్నం,** : మంచాల మండల జెడ్పీటీసీ సభ్యులు మర్రి నిత్య నిరంజన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గురువారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ సీతారాంపేట గ్రామములోని అంగన్వాడీ కేంద్రములో టేకుల కమలాకర్ రెడ్డి చిన్నారులతో కేక్ కటింగ్ చేపించి, అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలు, బీరువా, ర్యాక్, కుక్కర్, ఫ్యాన్, పిల్లలకు ఆటసామగ్రి, కార్పెట్స్, ఉచితముగా అందించారు.

అంగన్వాడి టీచర్ శోభారాణి, పిల్లలు, వారి పేరెంట్స్ కార్యక్రములో పాల్గొని జెడ్పిటిసి నిత్యాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్వాడి కేంద్రానికి సహాయ సహకారాలు అందించిన కమలాకర్ రెడ్డికి అంగన్వాడి వారు శాలవతో ఘనంగా సత్కరించారు.

## వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన

# పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు



**టేకులపల్లి** :మండలం రాంపురం గ్రామపంచాయతీ రాంపురం గ్రామం లో కులాంతర వివాహం లో నూతన వధూవరులను ఆశీర్వదించిన పి ఎ సి ఎస్ చైర్మన్ మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు లక్కినేని సురేందర్ రావు , అదేవిధంగా గ్రామ ప్రజలతో అభివృద్ధి పనుల గురించి రోడ్లు ఇతర సౌకర్యాలు వాళ్ల బాగోగులు అడిగి తెలుసుకున్నారు రాజకీయాలు జరుగుతూనే ఉంటాయి కానీ అభివృద్ధి పనులు శాశ్వతంగా ఉంటాయని దండాలు గ్రామాలను అభివృద్ధి చేస్తే ప్రజలు బాగోగులు చూసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం బోడ రంగ, రమేష్,వెంకటేష్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు

# గద్దె పైకి చేరిన తల్లి సమ్మక్క

**గూడూరు మహబూబాబాద్:**గూడూరు మండలంలోని వట్టి వాగు చింతల గట్టు సమ్మక్క సారక్క జాతరలో రెండవ రోజు తల్లి సమ్మక్క గద్దె పై చేరింది ఆదివాసి పూజారులు ఘనంగా స్వాగతించి గద్దె లపై అమ్మవారిని ప్రతిష్టించడం జరిగింది అమ్మవారికి డప్పు చప్పులతో కేరింతలతో వట్టివాగు సమ్మక్క సారక్క జాతర మారు మ్రోగింది.సమ్మక్క సారక్క లను దర్శించుకోవడాని నలు మూలాల భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు.

## నూతన పుట్ వేరు షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే.



**గూడూరు మహబూబాబాద్ :** గూడూరు మండల కేంద్రంలోని టౌన్ కప్పుల ఐలయ్య కాంప్లెక్స్ లో వెంకట సాయి ఫుట్ వేర్ అండ్ జిరాక్స్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మానుకోట టైగర్ పేదల పెన్నిధి మనసున్న మహారాజు ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్,బోడ ఎల్లయ్య అండ్ ఫ్యామిలీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఎమ్మెల్యే శంకర్ నాయక్ బోడ.ఎల్లయ్య ఫ్యామిలీకి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు. బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, ఎంపీపీ సుజాత మోతిలాల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ యాదవ్, మండల కో-ఆప్షన్ సభ్యులు రహీం, టౌన్ అధ్యక్షులు చీదురు వెంకన్న, బెజ్జం రమేష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 3 జిల్లాల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం



మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.. మండల పరిధిలోని మొట్లతిమ్మపురం గ్రామ పంచాయతీ పరిధిలో కొమురం భీం యూత్ ఆధ్వర్యంలో 3 జిల్లాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కి ముఖ్య అతిథిగా ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు గుండెబోయిన నాగమణి,స్థానిక సర్పంచ్ బిజ్జ స్వరుప, మరియు మహబూబాబాద్ జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పోలేబోయిన.వెంకటేశ్వర్లుతో కలిసిఆటలనుప్రారంభించినరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మారుముల గ్రామంలో 3 జిల్లాల స్థాయిలో ఆటల పోటిలు నిర్వహించటం ప్రశంసనీయం అని,ఆటలతో శారీరక మానసిక ఆరోగ్యం కలుగుతుందని, క్రమశిక్షణ, స్నేహశీలత అలవాడుతుందని,చేప్పటం జరిగింది.ఆటలతో పాటు చదువుల్లో కూడా రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ బిజ్జ గోపి ,ఉప సర్పంచ్ పాయం వీరాస్వామి,దొర ..బిజ్జ నర్సింహరావు పటేల్ తాటి కృష్ణ, గ్రామ పెద్దలు బిజ్జ విశ్వనాథం,రామచంద్రయ్య,బిజ్జ వెంకటేశ్వర్లు,మరియు కొమురం భీం యూత్ అధ్యక్షులు బిజ్జ గోపి,తాటి శివ ,వాసం కిషోర్ ,వట్టం రవి, ఉమామహేశ్వరరావు,చరణ్,నర్సింహరావు, శ్రీకాంత్,లక్ష్మి కాంత్, సోషల్ మీడియా ఇన్చార్జి దూదిమెట్ల లింగస్వామి, దూదిమేట్ల లింగయ్య, బోయిన లింగయ్య, తొట్టి అశోక్, నద్దునూరి లింగయ్య, బాబి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా ప్రాంగణాన్ని తొలగించాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్





మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.. ఏఐఎస్ఎఫ్ బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో జగ్గుతండా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గ్రీడా ప్రాంగణాన్ని తొలగించాలని విద్యార్థులతో కలిసి గురువారం పాఠశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ మాట్లాడుతూ కాంట్రాక్టుల కోసం ఆశ పడి పాఠశాలలో క్రీడా ప్రాంగణం పెట్టడం సిగ్గు చేటు అన్నారు.విద్యార్థులు, తల్లిదండ్రులు వద్దంటున్నా పట్టు బడ్డి క్రీడా ప్రాంగణాన్ని పెట్టారు అని అన్నారు.ఉన్నతదికారులు స్పందించి ఇప్పటికైనా ఈ క్రీడా ప్రాంగణాన్ని పాఠశాలనుండి తొలగించాలని డిమాండ్ చేసారు.క్రీడా ప్రాంగణం పాఠశాలలో పెట్టడం వలన విద్యార్థుల చదువు ఇబ్బంది కరంగా ఉంటుందని ఉపాధ్యాయులు చెప్పినప్పటికి వారి మాట లెక్కచేయకుండా క్రీడా ప్రాంగణం పేట్టడం అనేది సిగ్గు చేటు అని అన్నారు.జిల్లా కలెక్టర్ స్పందించి క్రీడా ప్రాంగణాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు.లేనయడల విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చిరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తోకల ఉదయ్,గనేష్,ప్రవలిక,స్వాతి,వెన్నెల, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయ వారోత్సవాలు

- బంజారా జాతిని జాగృత పరిచిన వీరుడి జయంతి
- సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతికి కరపత్రాలు ఆవిష్కరణ




**టేకులపల్లి :** మండల కేంద్రంలో జరుగు సేవాలాల్ 284వ జయంతి వేడుకలకు మహా భోగ్ బండారు సద్భావన సభ ఫిబ్రవరి 15వ తారీఖున టేకులపల్లి మండలం గోలియా తండాలో నిర్వహించుటకు నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు యా వత్తు జాతి అంధకారంలో ఉన్నప్పుడు ఆ జాతిని సరైన మార్గంలో నడిపించుటకు కొందరు దైవానా దైవనశం బూతులు భూమ్మీద జన్మిస్తారు సేవాలాల్ మహారాజ్ బంజారా జాతిని ఏకతాటిపై నడిపించి సాంస్కృతికపరమైన అనేక విషయాలను మనకు తెలియజేశారు సాక్షాత్ మహాశక్తి స్వరూపిణి ఆదిపరాశక్తి జగన్మాత దుర్గాభవాని జగదాంబ యాడి వరంలో రాంజీ నాయక్ రమావత్ బీమా నాయక్ వారి సాక్షాత్తు దైవరూపేణ జాతిని జాగ్రత్త పరిచారు టేకులపల్లి లో ఘనంగా నిర్వహించుటకు నిర్వాహకులు ఇస్లావత్ నామానాయక్ ఇస్లాం సాయి కృష్ణ నిర్వహించిన రోజు చాలామంది అతిథులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com